క్లుప్తంగా

పెండింగ్ పనులు పూర్తి చేయాలి



కమిషనర్‌తో పెండింగ్ పనులపై చర్చిస్తున్న ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్

డాబాగార్డెన్స్ : ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్‌వర్మను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కమిషనర్‌ను కోరారు. అలాగే 36వ వార్డు రంగిరీజువీధి ఏరియాలో జీవీఎంసీ నిధులతో ఇసుకకొండ సత్యనారాయణస్వామి ఆలయ స్థలంలో నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ పనులు సకాలంలో పూర్తి చేసి స్థానికులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. కమిషనర్ సాయికాంత్‌వర్మను కలిసిన వారిలో ఎమ్మెల్యే వాసుపల్లితో పాటు ఆ వార్డు నాయకుడు మాసిపోగు రాజు ఉన్నారు.

ఐవీఎఫ్ కేంద్రాల తనిఖీ




వైద్యులతో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో డాక్టర్ జగదీశ్వరరావు

మహారాణిపేట : జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (డీఎంహెచ్‌వో) డాక్టర్ పి.జగదీశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం నగరంలో గల పలు ఐఆర్‌టీ, ఐవీఎఫ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఆడమ్స్ ఐవీఎఫ్ కేంద్రంలో ఏఆర్‌టీ బ్యాంక్, పద్మశ్రీ ఐవీఎఫ్‌లో ఏఆర్‌టీ లెవల్-2, అనిల్ నీరుకొండ ఆస్పత్రిలో ఏఆర్‌టీ లెవెల్-1, గీతం ఆస్పత్రులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాలకు పలు సూచనలు చేశారు. ఆపరేషన్ థియేటర్, వార్డు, స్కానింగ్ మెషీన్లను తనిఖీ చేశారు. ఆస్పత్రులకు ఏఆర్‌టీ కేంద్రాల నిర్వహణకు అనుమతులు ఉన్నాయో లేదో, వైద్యులు, ఉద్యోగుల విద్యార్హతలను పరిశీలించారు. ల్యాబ్ పరికరాలను పరిశీలించి సలహాలు ఇచ్చారు. ఈ కేంద్రాల్లో పేదవారికి ఫీజు తగ్గించి తీసుకోవాలని కోరారు. ఈ తనిఖీ బృందంలో డాక్టర్ గీతా వందన, ఎల్.వి.రమణి, డాక్టర్ బి.ఉమావతి, బి.నాగేశ్వరరావు, కె.శివాజీ తదితరులు పాల్గొన్నారు.

10న మెగా బ్రాహ్మిణ్ పిక్నిక్

డాబాగార్డెన్స్ : బిజినెస్ బై బ్రాహ్మిణ్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ నెల 10న ఆనందపురం శొంఠ్యాం రోడ్డులో గల విశ్వనాథ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్స్ కాలేజీలో కార్తీక వన సమారాధన నిర్వహించనున్నట్టు కమిటీ చైర్మన్ చెరువు రామకోటయ్య ఒక ప్రకటనలో తెలిపారు. సుమారు వెయ్యి మంది బ్రాహ్మణ వ్యాపారులను కలుపుతూ ఈ కార్తీక వన సమారాధన ఉంటుందని, ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పిక్నిక్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. బ్రాహ్మణ ఆత్మీయ కలయికలో వ్యాపారులే కాక వృత్తి, ఉద్యోగాల్లో స్థిరపడిన వారు కూడా పాల్గొనవచ్చని, ప్రవేశ రుసుం లేదని పేర్కొన్నారు. బ్రాహ్మణ హైకోర్టు అడ్వకేట్లు, డాక్టర్లు, సినీ ప్రముఖులు పాల్గొంటున్నట్లు తెలిపారు.

జాతీయ సెమినార్‌కు అప్పలనాయుడు



అల్లిపురం : బీహెచ్‌ఈఎల్ (హెచ్‌పీవీపీ) ఓబీసీ యూనిట్లు నిర్వహించే నేషనల్ సెమినార్ (జాతీయ సదస్సు)లో విశాఖపట్నం బీహెచ్‌ఈఎల్ ఓబీసీ యూనిట్‌కు చెందిన శ్రమశక్తి అవార్డు గ్రహీత అల్సి అప్పలనారాయణ పాల్గొననున్నారు. ఈ మేరకు ఒక ప్రకటనలో వివరాలు వెల్లడించారు. భోపాల్‌లో జరిగే సదస్సుకు బీహెచ్‌ఈఎల్ యూనిట్ల తరఫున తనను ఎంపిక చేసిన బీహెచ్‌ఈఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జితేంద్రరెడ్డికి, హెచ్‌ఆర్ రాజు, ప్రోగ్రెసివ్ ఫ్రంట్ ప్రతినిధి జీటీ ప్రకాష్‌కు అల్సి అప్పలనారాయణ ధన్యవాదాలు తెలిపారు.

ఎంతో చరిత్ర కలిగిన పాతనగరం మురుగు నీటి సమస్యతో సతమతమయ్యేది. తక్కువ సామర్థ్యం కలిగిన మోటార్ల వాడకం వల్ల అవి మురుగును సమర్థవంతంగా తోడలేకపోవడం వల్ల వన్‌టౌన్‌లోని రోడ్లు, నివాస ప్రాంతాలు, వ్యాపార కేంద్రాలన్నీ మురుగు, దుర్గంధంతో నిండిపోయి అంతా ఇబ్బంది పడేవారు. అయితే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వన్‌టౌన్‌లో అలుముకుని ఉన్న ఈ ప్రధాన సమస్యను పరిష్కరించింది. దీంతో ప్రజలు ఇప్పుడు ప్రశాంతంగా జీవిస్తున్నారు.

నాడు గతంలో పాతనగరంలోని పందుపుల్లల సందు, రామకృష్ణా ఏరియా, ప్రధాన మార్కెట్ ప్రాంతం మురుగు సమస్యతో విలవిల్లాడేవి. చిన్నపాటి వర్షం వస్తే మురుగు ఒక్కసారి రోడ్లపైకి వచ్చి వ్యాపారులు, వినియోగదారులు ఇబ్బంది పడేవారు. పంప్‌హౌస్‌లోని మోటార్ల సామర్థ్యం చాలక అవి మురుగును పూర్తిస్థాయిలో తోడలేకపోయేవి.

నేడు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాతనగరం మురుగు సమస్యను పరిష్కరించింది. లక్షలాది రూపాయలు వెచ్చించి అధిక సామర్థ్యం గల మోటార్లు ఏర్పాటు చేయడంతో సమస్య పరిష్కారమై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్య పరిష్కరించిన ముఖ్యమంత్రి జగనన్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నారు.





మురుగుతో నిండిన పూర్ణామార్కెట్ రోడ్డు — నాడు



నేడు — సమస్య పరిష్కారమయ్యాక పూర్ణామార్కెట్ రోడ్డు

ఇది కదా అభివృద్ధి

మురుగు.. కనుమరుగు

పాతనగరంలోని యూజీడీ నిర్మాణ వ్యయం	రూ. 50 లక్షలు

విముక్తి పొందిన ప్రాంతాలు

పూర్ణామార్కెట్, బౌడారా రోడ్డు, రామకృష్ణా జంక్షన్, నూనెమిల్లు వీధి, పందుపుల్లల సందు, వన్‌టౌన్ రహదారి

- 80 హెచ్‌పీ మోటార్లతో శాశ్వత పరిష్కారం
- చెత్త, దుర్గంధం సమస్య తొలగి పాతనగరవాసుల హర్షాతిరేకాలు
- సీఎం జగనన్న ప్రభుత్వానికి ధన్యవాదాలు



నాడు — తక్కువ సామర్థ్యం గల 15, 20 హెచ్‌పీ మోటారు



నేడు — వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో కొత్తగా ఏర్పాటు చేసిన 80 హెచ్‌పీ మోటార్లు

జగదాంబ : గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) సమస్య ప్రజలను కలవరపెట్టేది. ఇటు కేజీహెచ్.. అటు జ్ఞానాపురం నుంచి వచ్చే మొత్తం మురుగు యూజీడీల ద్వారా పూర్ణామార్కెట్ అండ్ గ్రౌండ్ నుంచి సీహార్స్ జంక్షన్, రామకృష్ణావీధి వద్ద ఉన్న మురుగు శుద్ధి కేంద్రం పంప్‌హౌస్‌కు చేరుతుంది. అక్కడ మురుగు నీటిని శుభ్రం చేస్తారు. అపరిశుభ్రం అంతా సముద్రంలో కలిసిపోతుంది. ఇది యూజీడీల నుంచి పంప్‌హౌస్‌కు చేరుతుంది. గతంలో కేవలం మున్సిపల్ కార్యాలయంగా ఉన్నప్పుడు ఈ కేంద్రం నిర్వహణ తీరు ఇది. ఇప్పుడు కూడా దీనినే వినియోగిస్తున్నారు. నగర విస్తీర్ణం పెరిగింది. జనాభా కూడా ఎక్కువయ్యారు కానీ అప్పటి యూజీడీనే వినియోగిస్తూ వచ్చేవారు. దీంతో వన్‌టౌన్ ప్రాంతంలో మురుగు నీటి సమస్య ప్రజలను ఇబ్బందులకు గురి చేసేది.

నిత్యం ఇబ్బందులే..

పంప్‌హౌస్‌లో మురుగును తోడే మోటార్ల స్థాయిని గతంలో పెంచకపోవడం వల్ల పూర్ణామార్కెట్ ప్రాంతంలో మురుగు బయటికి వచ్చి వినియోగదారులు, వ్యాపారులు దుర్గంధం మధ్యే మసలాల్సి వచ్చేది. రోడ్డుపై పొంగిపొర్లే మురుగు వల్ల పూర్ణామార్కెట్‌లోని పలు ప్రాంతాలు దుర్గంధభరితంగా మారి వ్యాపారులు కనీసం వ్యాపారాలు చేసుకునే పరిస్థితి ఉండేది కాదు. సమస్యపై పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకునే నాథుడే కనిపించేవాడు కాదు.

వైఎస్సార్‌సీపీతో సమస్య పరిష్కారం..

ఎట్టకేలకు పాతనగరంలో యూజీడీ సమస్యను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పరిష్కరించింది. అప్పటి వరకు కేవలం 15, 20 హెచ్‌పీ మోటర్లు ఉండే పంప్‌హౌస్‌లో రూ. 50 లక్షల వ్యయంతో 80 హెచ్‌పీ మోటర్లు ఏర్పాటు చేశారు. దీంతో యూజీడీల్లో ఉండే మురుగును మోటార్లు సమర్థవంతంగా తోడుతుండడంతో మురుగు రోడ్డుపైకి రావడం ఆగిపోయింది. దీంతో పాటు శిథిలమైన యూజీడీలకు మరమ్మతు చేయడంతో ఇబ్బంది తొలగింది. దీంతో పాతనగర వాసులు ఊపిరి పీల్చుకున్నారు. సుదీర్ఘకాలం సమస్య పరిష్కరించిన సీఎం జగనన్నకు ధన్యవాదాలు చెబుతున్నారు.

జగనన్న ప్రభుత్వం వచ్చాకే పరిష్కారం..



యూజీడీ డ్రెయిన్లు ప్రతిరోజూ పొంగి దుర్వాసన అలుముకోవడంతో ఉండలేకపోయేవాళ్లం. రోడ్డుపైకి వచ్చిన మురుగును తప్పనిసరై చేతులతో ఎత్తి పారబోసుకునే వాళ్లం. అలా చేయకపోతే పరిసరాలు అసహ్యంగా, దుర్గంధంతో నిండిపోయేవి. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక మా ప్రాంతంలో మురుగు సమస్య పరిష్కారం అయింది.

– బాబి, వ్యాపారి, పూర్ణామార్కెట్.

కొనుగోలుదారులు వచ్చే వారు కాదు..



రోడ్డుపై పారే మురుగు వాహనాల రాకపోకల సమయంలో మా మీదే పడేది. దీంతో మా దుకాణం వద్దకు కొనుగోలుదారులు వచ్చేవారు కాదు. ఆ మురుగు ఒంటిపై పడడం వల్ల చర్మవ్యాధులకు గురయ్యే వాళ్లం. ఈ దశలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం తీసుకున్న చర్యల వలన సమస్య పరిష్కారం అయింది.

– సత్యవతి, పువ్వుల వ్యాపారి, పూర్ణామార్కెట్

జగనన్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు..



రోడ్డు పక్కన వ్యాపారం చేసుకునే వాళ్లందరు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెప్పుకోవాలి. ఉదయం వేళల్లో వదిలే మురుగు నీటిని సమర్థవంతంగా తోడే మోటార్లు అమర్చడంతోనే ఈ సమస్య పరిష్కారమయింది. జగనన్న ప్రభుత్వానికి ధన్యవాదాలు.

– కనకమ్మ, సుద్దముక్కల వ్యాపారి, పూర్ణామార్కెట్

ప్రజాదర్బార్‌కు చక్కని స్పందన



లక్ష్మీటాకీస్ వద్ద వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్

జగదాంబ : సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ తెలిపారు. మంగళవారం జీవీఎంసీ 39వ వార్డు లక్ష్మీ టాకీస్ వద్ద నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఆయన ప్రజల నుండి వినతులు స్వీకరించారు. కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకుని, ఉద్యోగం కల్పించాలని గత సంవత్సరం తుపానులో మృతి చెందిన ఫెర్రీవీధి బాధితులు కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జీవీఎంసీ కమిషనర్‌తో మాట్లాడారు. అనంతరం పలువురు మహిళలు అంగన్‌వాడీ టీచర్లు, ఆయా, ఆశ వర్కర్, సచివాలయ ఉద్యోగాలు కల్పించాని కోరారు. వార్డులో కుట్టు శిక్షణ పొంది ఖాళీగా ఉంటున్న మహిళలకు ఉచితంగా సొంత నిధులతో కుట్టుమిషన్లు పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. వార్డులో పాడైపోయిన రోడ్లు, కాలువలు మరమ్మతు చేయాలని పలువురు వినతులు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుపల్లి మాట్లాడుతూ రోగుల ఇంటికి వెళ్లి తన వంతు సాయం చేయడం సంతృప్తిని ఇస్తుందన్నారు. పార్టీ కార్యకర్తల పిల్లలకు ఫీజు రాయితీ, నిరుపేదల పిల్లలకు పూర్తిగా ఫీజు లేకుండా చదివిస్తున్న ఎమ్మెల్యేకు విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఇళ్ల స్థలాలు, కొత్త పెన్షన్లు, రేషన్ కార్డులు కావాలని పలువురు కోరగా ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శ్రీకనకమహాలక్ష్మి దేవస్థానం చైర్‌పర్సన్ కొల్లి సింహాచలం, సౌత్ మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ ముజీబ్‌ఖాన్, వైఎస్సార్‌సీపీ స్టేట్ నాయకులు మాదాబత్తుల రమేష్, జిల్లా సీనియర్ నాయకులు సలీం, బాబ్జి, రామరాజు, సూరాడరాజు, చింతకాయల వాసు, గృహసారథులు, కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

27వ వార్డులో..

సీతమ్మధార : జీవీఎంసీ 27వ వార్డులో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ వర్షంలోనూ ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. పెద్ద ఎత్తున ప్రజలు హాజరై పలు సమస్యలపై ఆయనకు వినతులు సమర్పించారు.

మధురవాడ వెళ్లి పింఛన్ అందజేత



జానకమ్మకు పింఛన్ అందజేస్తున్న లక్ష్మీమౌనిక

మహారాణిపేట : జీవీఎంసి జోన్-4 పరిధిలో నివసిస్తున్న జానకమ్మకు వార్డు కార్యదర్శి లక్ష్మీమౌనిక మంగళవారం పింఛన్ అందజేశారు. 30వ వార్డు అఫీషియల్ కాలనీలో నివాసం ఉంటున్న జానకమ్మ చంద్రంపాలెంలోని వైజాగ్ ఓల్డ్ ఏజ్ హోమ్‌లో ఆశ్రయం పొందుతోంది. ఈ విషయమై బంధువులు సమాచారం ఇవ్వడంతో సచివాలయ కార్యదర్శి లక్ష్మీమౌనిక స్పందించి జానకమ్మ ఉంటున్న ఏరియాకు వెళ్లి పింఛను అందజేశారు. మధురవాడ వచ్చి పింఛను ఇవ్వడంతో జానకమ్మ కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

కనకమహాలక్ష్మికి అష్టదళ పద్మారాధన



అష్టాదళ పద్మారాధనలో కనకమహాలక్ష్మి అమ్మవారు

డాబాగార్డెన్స్ : బురుజుపేటలో వెలసిన కనకమహాలక్ష్మి దేవస్థానంలో మంగళవారం 108 స్వర్ణపుష్పాలతో అష్టదళ పద్మారాధన నిర్వహించారు. ఉదయం 7 నుంచి 8 గంటల వరకు నిర్వహించిన ఈ పూజలో పలువురు ఉభయదాతలు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో కె. శిరీష, ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ కొల్లి సింహాచలం, పలువురు ధర్మకర్తలు, ఆలయ ఏఈవో కె. తిరుమలేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

7న సహస్ర తులసిపూజ

కనకమహాలక్ష్మి దేవస్థానంలో ఈ నెల 7న సహస్ర తులసిపూజ నిర్వహించనున్నామని ఆలయ ఈవో కె. శిరీష తెలిపారు. ఈ ప్రత్యేక పూజలో పాల్గొనదలిచే భక్తులు పూజా రుసుం రూ.1500 చెల్లించాలని ఈవో పేర్కొన్నారు.

10న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల మహాసభ



పోస్టర్ విడుదల చేస్తున్న ఏపీజేఏసీ అమరావతి జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరరెడ్డి తదితరులు

మహారాణిపేట : ఈనెల 10న అమరావతిలో ఏపీజేఏసీ అమరావతి అనుబంధ సంఘం ఆధ్వర్యంలో జరగబోయే అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను మంగళవారం ఏపీజేఏసీ (అమరావతి) ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు సత్తి నాగేశ్వరరెడ్డి ఆవిష్కరించారు. కలెక్టరేట్ ఆవరణలో ఉన్న రెవెన్యూభవన్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ అవుట్ సోర్సింగ్ రాష్ట్ర అధ్యక్షుడు సుమన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.ఎస్. రావు, కోశాధికారి రవిశంకర్, మున్సిపల్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అప్పలరాజు, రవి శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కార్తీక తదియారాధన



అన్నప్రసాదాన్ని స్వీకరిస్తున్న ఈవో శ్రీనివాసమూర్తి, ట్రస్ట్‌బోర్డు సభ్యులు

సింహాచలం: సింహగిరిపై మంగళవారం కార్తీక తదియారాధనను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ కల్యాణ మండపంలో మధ్యాహ్నం 12 నుంచి 2.30 గంటల వరకు ఈ కార్యక్రమాన్ని దేవస్థానం అర్చకులు, అధికారులు నిర్వహించారు. దేవస్థానం ఉద్యోగులు, ట్రస్ట్‌బోర్డు సభ్యులు, భక్తులు, సింహగిరి నిర్వాసితులు స్వామివారి అన్న ప్రసాదం స్వీకరించారు. ఏటా కార్తీక మాసంలో సింహగిరిపై తదియారాధన నిర్వహించడం పరిపాటిగా వస్తోందని స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్ తెలిపారు. దేవస్థానం ప్రధానర్చాకుడు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, పురోహిత్ అలంకారి కరి సీతారామాచార్యులు, వైదికులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థానం ఈవో ఎస్.శ్రీనివాసమూర్తి, ఎస్‌డీసీ రామలక్ష్మి, ట్రస్ట్ బోర్డు సభ్యులు గంట్ల శ్రీనుబాబు, సువ్వాడ శ్రీదేవి, బయ్యవరపు రాధ, దశమంతులు రామలక్ష్మి, పెనుమత్స శ్రీదేవి వర్మ, ఈఈలు శ్రీనివాసరాజు, రాంబాబు, ఏఈ హరి, ఏఈవోలు నరసింహరాజు, పాలూరి నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

లలితా పీఠంలో చండీ హోమం

సీతంపేట: లలితానగర్‌లోని లలితా పీఠంలో కార్తీక మాసం, బహుళ అష్టమి సందర్భంగా మంగళవారం ఉదయం చండీ హోమం నిర్వహించారు. పండితుల వేద మంత్రోచ్ఛరణల మధ్య శాస్త్రోక్తంగా హోమం జరిపించారు. గణపతి పూజ, కలశ శుద్ధి, అగ్ని ప్రతిష్టాపన, గోపూజ, పరివార పూజ, సుహాసిని పూజ, దంపత పూజ, చండీ సప్తశతి చివరగా పూర్ణాహుతి నిర్వహించారు. లోకకల్యాణం, విశేష కార్యసిద్ధి కోసం జగన్మాతను ఆరాధించడంలో భాగంగా చండీ హోమం నిర్వహించినట్టు పీఠం మేనేజర్ మన్నవ కృష్ణసేన్ తెలిపారు. సాయంత్రం 1000 గారెలతో కాళీ కాలభైరవ హోమం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వైభవంగా అప్పన్న నిత్య కల్యాణం

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి మంగళవారం నిత్యకల్యాణం విశేషంగా జరిగింది. ఆలయ బేడామండపంలో ఉదయం 9.30గంటల నుంచి ఈకార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి,భూదేవిలను సింహాసనంపై అధిష్ఠింపజేశారు. విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, సంకల్పం, యజ్ఞోపవీతం, జీలకర్రబె బెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాల ఘట్టాలతో కల్యాణం వైభవంగా నిర్వహించారు. విశేషంగా హారతులు అందజేశారు. ఉభయదాతలకు కల్యాణ అక్షింతలు, ప్రసాదం అందజేశారు.

ఫిషింగ్ హార్బర్‌లో భద్రతకు వినతి

మద్దిలపాలెం : ఫిషింగ్ హార్బర్‌లో అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా భద్రతా చర్యలు చేపట్టాలని నగర పోలీసు కమిషనర్ రవిశంకర్‌ను ఏపీ మరబోట్ల సంఘం ప్రతినిధులు కోరారు. ఈ మేరకు మంగళవారం వారు పోలీసు కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.

వైభవుని సన్నిధిలో రేపటి నుంచి పవిత్రోత్సవాలు

మురళీనగర్: కప్పరాడ ఎన్‌జీజీవోస్ కాలనీలో కొలువుదీరిన వైభవ వేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రోత్సవాలు గురువారం నుంచి నిర్వహించనున్నట్టు ఆలయం కార్యనిర్వహణాధికారి బందారు ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్తీక బహుళ ద్వాదశి శనివారం వరకు శ్రీవారి సన్నిధిలో త్రయాహ్నిక దీక్షతో పాంచరాత్ర దివ్య ఆగమ విధానంలో ఉత్సవాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. బహుళ ఏకాదశి శుక్రవారం సామూహికంగా శ్రీసత్యనారాయణ స్వామి వ్రత మహోత్సవం చేస్తామన్నారు. 7న ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ, ప్రాతఃకాలార్చన, బాలభోగం, మంగళాశాసనం, తీర్థ ప్రసాద గోష్ఠి నిర్వహిస్తామని తెలిపారు. ఆ రోజు ఉదయం 9 గంటలకు విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, మత్స్యంగ్రహణం, అగ్ని ప్రతిష్ఠ, అంకురార్పణ, ధ్వజారోహణం, చక్రబ్జమండల రచన, మంగళశాసనం, సాయంత్రం 6గంటలకు మండపారాధన, మండలార్చన, పవిత్రాధివాసం, విశేష హోమాలు, బలిహరణ, తీర్థ గోష్ఠి నిర్వహిస్తామని ఈవో పేర్కొన్నారు.